# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 02-01-2024**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2024-01-02 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2024-01-03 | 2024-01-04 | 2024-01-05 | 2024-01-06 | 2024-01-07 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 0.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 29.1 | 29.0 | 29.2 | 29.4 | 29.7 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 18.4 | 18.2 | 18.8 | 18.5 | 19.0 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 87 | 89 | 88 | 90 | 90 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 64 | 66 | 65 | 67 | 69 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 7 | 7 | 7 | 7 | 7 |
| గాలి దిశ (డిగ్రీ) | 80 | 80 | 70 | 60 | 70 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 3 | 3 | 4 | 4 | 3 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో పొడి వాతావరణం నెలకొని వుండి గరిష్ఠ ఉష్ణోగ్రత 29-30 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 18-19 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుతం పూత దశలో ఉన్న వేరుశనగ పంటలో అంతర కృషి చేపట్టి ఎకరాకు 200 కిలోల చొ.న. జిప్సం మొక్క వరుసల మధ్య చాళ్లలో వేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

ప్రస్తుతం కనిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గుతున్నందున వరిలో అగ్గి తెగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా బీమ్ 0.6 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుత వాతావరణం వేరుశనగలో ఆకు మచ్చ తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా హెక్సాకోనజోల్ 2 మి. లీ., ప్రోపికోనజోల్ 1 మి. లీ., టేబుకోనజోల్ 1 మి. లీ/లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| వరి | • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు వరిలో ఆకుముడత ఆశించేందుకు అవకాశం ఉన్నందున నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా. (లేదా) అసిఫేట్ 1.5 మి.లీ./ లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుతం కనిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గి మంచుతో కూడిన చల్లని వాతావరణం వున్న ప్రాంతాలలో వరిలో అగ్గి తెగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా ట్రైసైక్లాజోల్ 0.6 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| నువ్వులు | • ప్రస్తుతం నువ్వులు వేసుకోవడానికి సిద్ధపడుతున్న రైతులు వై. ఎల్. ఎం.- 66, వై. ఎల్. ఎం.- 17, శ్వేత, గౌరి, మాధురి వంటి రకాలను ఎన్నుకొని థైరామ్ (లేక) కాప్టాన్ 3 గ్రా./ కిలో విత్తనానికి చొప్పున విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. |
| కంది | • ప్రస్తుతం కంది మరియు ఇతర అపరాలలో మొగ్గ దశ మొదలయ్యే అవకాశం ఉన్నందున మారుకా మచ్చల పురుగు, శనగ పచ్చ పురుగు మరియు ఇతర కాయ తొలుచు పురుగులు ఆశించకుండా గ్రుడ్డు దశలోనే వేప నూనె 5 మి.లీ. + 1 గ్రా. సబ్బు పొడి (లేక) 5 శాతం వేప గింజల కషాయం (5% NSKE) (లేక) క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. + డి.డి.వి.పి. 1 మి.లీ./లీ. నీలికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మావిడి | • కనిష్ఠ ఉష్ణోగ్రతలు ఇంకా సరిపడనంతగా తగ్గి అనుకూల వాతావరణం ఏర్పడనందున మామిడిలో పూత ఆలస్యమవుతున్న దృష్ట్యా రైతులు క్రింది సూచనలు పాటించగలరు. 1) ఇంకా మామిడిలో పూత మొదలవ్వని తోటల్లో నీటి తడులు ఇవ్వరాదు. 2) మల్టీ-కె 10 గ్రా. + అర్కా మాంగో స్పెషల్ 5 గ్రా. (లేక) మల్టీ-కె 10 గ్రా. + బోరాన్ 1 గ్రా. /లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి. |
| ఫీల్డ్ బీన్ | • ప్రస్తుత వాతావరణం చిక్కుడు జాతి పంటలలో పేను బంక ఆశించడానికి అనుకూలం. నివారణగా డైమీథోయేట్ 2 మి.లీ. (లేక) అసిఫేట్ 1.5 గ్రా./ లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |